ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 6 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 89
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### రూపాయికి సుంకాల పోటు

గడిచిన కొన్ని రోజుల్లో భారత కరెన్సీ విలువ తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతోంది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ సోమవారం మరో 48 పైసలు పతనమై రూ.87.66 వద్ద ముగిసింది. ట్రంప్ సుంకాల పోటు, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) పెట్టుబడుల ఉపసంహరణ, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం ఇందుకు కారణమని ఫారెక్స్ వర్గాలు తెలిపాయి. గతవారంలోనూ రూపాయి మారకం విలువ 1.2 శాతం పతనమైంది. 2022 డిసెంబరు తర్వాత మన కరెన్సీకిదే అతిపెద్ద వారం రోజుల క్షీణత. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితితోపాటు విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటంతో రాబోయే కాలంలో కూడా రూపాయి

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




## అధికార కాంగ్రెస్
# ద్విముఖ వ్యూహం

- కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో రాష్ట్రంలో ప్రకంపనలు
- చేతికి మట్టి అంటకుండా ముందుకెళ్లేలా పావులు కదుపుతున్న అధికార కాంగ్రెస్
- అందులో భాగంగానే అసెంబ్లీకి రిపోర్టు.. అనివార్యంగా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించే వ్యూహం
- నివేదికలోని లోపాలను ఎత్తిచూపుతూ హరీశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్
- తమ వాదన క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు జిల్లాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివరణ

**నివేదికను సమర్థించాలో, వ్యతిరేకించాలో అర్థం కాని పరిస్థితుల్లో బీజేపీ**

సూర్య హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన సుదీర్ఘ నివేదిక రాష్ట్ర రాజకీయాలను రసవత్తరంగా మార్చేసింది. మూడు ప్రధాన పార్టీలూ.. నివేదికను, అనంతర పరిణామాలను రాజకీయంగా తమకు ఎలా అనుకూలంగా మలుచుకోవాలా అన్న దానిపై దృష్టి సారించాయి. ఈ రిపోర్టు ఆధారంగా బీఆర్‌ఎస్‌ను ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీ తహతహలాడుతుండగా, అందులోని లోపాలను ఎత్తిచూపుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ప్రజలకు వివరించేందుకు బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది. మరో ప్రధాన రాజకీయ పక్షం బీజేపీ ఈ నివేదికపై ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతోంది. కాళేశ్వరం నివేదిక విషయంలో తమ చేతికి మట్టి - మిగతా2లో




## ఉత్తర కాశీలో
# ఉత్పాతం

- ధరాలీ గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద
- నలుగురి దుర్మరణం
- వరదల్లో చిక్కుకున్న 60 నుంచి 70 మంది..
- శిథిలాల కింద మరో 12 మందిదాకా..
- ప్రధాని దిగ్భ్రాంతి.. సహాయక చర్యలకు ఆదేశం

## సంబంధాలు ఉన్నత స్థాయికి



- ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్‌తో ప్రధాని మోదీ భేటీ
- తొమ్మిది ఒప్పందాలపై సంతకాలు
- వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటన, అమలు..
- ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సౌభాగ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి



## ఏకపక్షం కాదు

- తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న హరీశ్‌రావు
- కాళేశ్వరం బరాజ్‌ల నిర్మాణం కేసీఆర్ సొంత నిర్ణయం కాదు
- ఈ ప్రాజెక్టుకు కేబినెట్‌తోపాటు అసెంబ్లీ ఆమోదం కూడా ఉంది
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో హరీశ్‌రావు స్పష్టీకరణ
- వ్యాప్కోస్ నివేదిక, హై పవర్ కమిటీ సిఫారసులు, సీడబ్ల్యూసీ ఆమోదం మేరకే నిర్మాణం
- వాస్తవాలు లేకుండా వండి వార్చిన నివేదికను ప్రభుత్వం బయటపెట్టింది

# న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా?

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్
- కమిషన్ నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించింది
- ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతులు ఇస్తే దాచి పెట్టారు
- కేబినెట్ ఆమోదం లేకుండానే కాళేశ్వరం చేపట్టారు
- బరాజ్‌లు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారు..
- బండారం బట్టబయలైనందుకే కమిషన్‌ను తప్పు పడుతున్నారు

సూర్య హైదరాబాద్

'ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్‌ఎస్‌కు చులకన భావం. చట్టసభలు, న్యాయ వ్యవస్థపై గౌరవం, నమ్మకం లేదు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలోని జ్యుడీషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదు. మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా



సీనియర్ జస్టిస్ పీసీ ఘోష్‌ను అవమానిస్తున్నారా? న్యాయబద్ధ కమిషన్‌కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లింది..' అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కమిషన్ నివేదికపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఖండిస్తూ మంగళవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల - మిగతా2లో

## సాగర గర్భంలో.. రహస్యాల అన్వేషణ



- 'డీప్ ఓషన్ మిషన్' చేపట్టిన కేంద్ర ప్రభుత్వం
- విలువైన వనరులను వెలికితీయడమే లక్ష్యం
- ఇందుకోసం మత్స్య-6000 వాహనం రెడీ
- పరిశోధనకు ముగ్గురు వెళ్లేలా రూపకల్పన

## రాత్రికి రాత్రి జీవోతో స్థానికులకే నష్టం..



**48 ఏండ్ల నిబంధనను హఠాత్తుగా మారిస్తే ఎలా?**
**'స్థానికత'పై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం**
**ప్రభుత్వం జారీచేసిన జీవో అమలుకు గడువు ఉండాలి కదా?**

సూర్య హైదరాబాద్

మెడికల్ సీట్ల విషయంలో స్థానికత అంశానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన జీవో నం.33ను 2028 నుంచి ఎందుకు అమలు చేయకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దాదాపు 48 ఏండ్లపాటు అమల్లో ఉన్న స్థానికత నిబంధనను మార్పు చేస్తే నేటితరం విద్యార్థులకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించింది. విద్యార్థి ఎనిమిదో తరగతి చదువుతుండగానే రాజ్యాంగ నిబంధనలు, ప్రభుత్వ జీవోల గురించి తెలుసుకోవాలనే వాదన సబబుగా లేదని వ్యాఖ్యానించింది. చదువుకోని తల్లిదండ్రులు కూడా ఉంటారని గుర్తుచేసింది. మెడికల్ సీట్ల విషయంలో స్థానికత అంశానికి సంబంధించిన వివాదంపై దేశ అత్యున్నత న్యాయస్థానం విచారణను ముగించింది. మంగళవారం ఇరుపక్షాల - మిగతా2లో



## ప్రతిపక్షాలది స్వీయ విధ్వంసం

- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ భేటీలో మోదీ వ్యాఖ్య
- ప్రత్యేక చర్చలో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం ముందు నిలవలేక ఓటమి పాలయ్యారు
- ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని కూడా వారు వినియోగించుకోలేకపోయారు

# అధికార కాంగ్రెస్ ద్విముఖ వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

అంటకుండా ఉండాలనే వ్యూహంతోనే అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ పాచిక విసిరిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఈ నివేదికను అసెంబ్లీ ముందు పెట్టడం ద్వారా ద్విముఖ వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. అసెంబ్లీ వేదికగా అన్ని పార్టీలతో మాట్లాడించి.. నివేదికకు అసెంబ్లీ ఆమోదం ఇప్పించి.. అక్కడే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు ఆదేశించడం ఈ వ్యూహంలో ప్రధాన భాగం అయితే, మరో ఎత్తుగడ కూడా ఉందని ఆ పార్టీ వర్గాలే అంటున్నాయి. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను అక్కడకు రప్పించే వ్యూహం కూడా ఇందులో ఉందనే చర్చ జరుగుతోంది. ఈ నివేదిక ద్వారా అసెంబ్లీలో జరిగే చర్చలో పాల్గొని తన వాదనను వినిపించాల్సిన అనివార్యతను కేసీఆర్‌కు కల్పించామని, ఆయన వచ్చి మాట్లాడే ప్రయత్నం చేస్తే ఆయన చేసిన తప్పులను అక్కడే ఎండగడతామని ఆ పార్టీ నేతలు చెపుతున్నారు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయని వారంటున్నారు.

**దూకుడుగానే బీఆర్ఎస్**

నివేదిక విషయంలో బీఆర్ఎస్ కూడా దూకుడుగానే వ్యవహరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జస్టిస్ ఘోష్ నివేదికను ఆ పార్టీ నేతలు చాలామంది ఖండించగా, మాజీ మంత్రి హరీశ్‌రావు ఓ అడుగు ముందుకేసి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివేదికలోని లోపాలను ఎత్తిచూసే ప్రయత్నాలు చేశారు. అంతేకాకుండా తమ వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లేలా వ్యూహం రచించారు. అన్ని జిల్లాల్లోనూ స్క్రీన్‌లు పెట్టి పార్టీ నాయకులకు ప్రజెంటేషన్‌ను చూపించారు. ప్రజాక్షేత్రంలోకి దూకుడుగా వెళ్లాలనే ఆలోచనలో గులాబీ పార్టీ ఉన్నప్పటికీ.. భవిష్యత్ పరిణామాలపై కూడా బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. ముఖ్యంగా పార్టీ అధినేత కేసీఆర్ లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును ఆ పార్టీ నేతలు నిశితంగా గమనిస్తున్నారు. ఇప్పటికే కమిషన్ విచారణ పేరుతో పిలిపించడంతో పాటు నివేదిక ప్రజల్లో పెట్టి ఆయన ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నాలు చేయగా.. అసెంబ్లీ వేదికగా మరో విచారణ ప్రకటించి మానసికంగా పార్టీ నేతలను ఇబ్బంది పెట్టవచ్చనే అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తం అవుతోంది. ఏదిఏమైనా ఘోష్ నివేదిక ఆధారాల్లేనిదని, బీఆర్ఎస్‌ను బద్‌నాం చేయడమే లక్ష్యంగా ఇచ్చిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ముందున్న తక్షణ కర్తవ్యమని గులాబీ నేతలంటున్నారు.

**బీజేపీ అటా..ఇటా?**

జస్టిస్ ఘోష్ నివేదిక కమలం పార్టీకి గొంతులో వెలక్కాయ పడినంత పని చేసిందని రాజకీయ వర్గాలంటున్నాయి. కాళేశ్వరం నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, కేసీఆర్ కుటుంబం ఈ ప్రాజెక్టుతో ఆయాచిత లబ్ధి పొందిందని మొదటి నుంచి ఆరోపిస్తున్న బీజేపీ.. ఇప్పుడు ఘోష్ నివేదికను సమర్థించాలో, వ్యతిరేకించాలో అర్థం కాని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. ఈ నివేదికను బీజేపీ సమర్థించకపోతే.. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని, అందుకే ఇన్నాళ్లు ఆరోపణలు చేసినా ఇప్పుడు మౌనంగా ఉందని కాంగ్రెస్ ఆరోపించే అవకాశాలున్నాయి. ఒకవేళ నివేదికతో ఏకీభవిస్తే.. ఆ నివేదిక తప్పుపట్టినట్టుగా తమ పార్టీకి చెందిన ఎంపీ ఈటల రాజేందర్ కూడా తప్పు చేశారని అంగీకరించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఏం చేయాలన్న దానిపై కమలనాథులు మల్లగుల్లాలు పడుతున్నారు.

**కింకర్తవ్యంపై ప్రభుత్వం మల్లగుల్లాలు**

ప్రస్తుత పరిస్థితుల్లో కింకర్తవ్యం ఏమిటనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడు తోంది. ఇప్పటికే ఫార్ములా ఈ%-%రేసు, ఫోన్‌ట్యా పింగ్ కేసుల్లో ఎటూ తేల్చకుండా నాన్చుడు ధోరణిలో కాంగ్రెస్ ప్రభుత్వం వెళుతుందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఇప్పుడు కాళేశ్వరం విషయంలోనూ అదే జరిగితే బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు జరిగాయన్న కాంగ్రెస్ ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రజలు భావించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందువల్ల అసెంబ్లీ వేదికగా ప్రకటించే విచారణను త్వరగా పూర్తి చేసి కాళేశ్వరం అక్రమాల బాధ్యులపైనైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో పార్టీపై నమ్మకం కలుగుతుందని అంటున్నారు. మరోవైపు అప్పట్లో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేసిన అధికారిని కూడా కమిషన్ తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో ఆయన పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వైఖరి అవలంబిస్తుందనేది కూడా ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది.

# ఏకపక్షం కాదు

హైదరాబాద్

'కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలు లేకుండా వండి వార్చిన నివేదికను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బయట పెట్టింది. ఈ ప్రాజెక్టుకు కేబినెట్‌తో పాటు అసెంబ్లీ ఆమోదం కూడా ఉంది. గవర్నర్ ప్రసంగంలో కాళేశ్వరం అంశం ఉండటం కేబినెట్ ఆమోదాన్ని సూచిస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణం నాటి సీఎం కేసీఆర్ సొంత నిర్ణయం కాదు. వ్యక్తుల నిర్ణయం ఆధారంగా బరాజ్‌ల నిర్మాణం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, హై పవర్ కమిటీ సిఫారసులు, కేబినెట్ నిర్ణయం, సీడబ్ల్యూసీ ఆమోదం మేరకు జరిగాయి. సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. 'డబ్బులు దండుకునేందుకు కమీషన్లు..కక్ష సాధింపుల కోసం కమిషన్లు' అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉంది. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ టీవీ సీరియళ్ల తరహాలో కమిషన్లు, విచారణలతో కాలం గడుపుతున్నాడు. కేసీఆర్‌ను హింసించాలన్నదే ఆయన ఉద్దేశం. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి..' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు.. కమిషన్ వక్రీకరణలు, వాస్తవాలు' అనే అంశంపై మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీ ముఖ్య నేతలు, రైతులు దీనిని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డ వద్దకు బరాజ్ మార్చడంలో నాటి సీఎం కేసీఆర్ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరాలు ఆయన మాటల్లోనే..

**కుట్ర పూరిత విచారణ!**

కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలూ లేవు. అన్ని అంశాలు డీపీఆర్‌లో ఉన్నాయి. మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరుకు నేరుగా తరలించలేమని నిపుణులు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణ కుట్రపూరితంగా జరిగినట్లు కనిపిస్తోంది. కమిషన్ ఎదుట విచారణకు రావాలని మాకు నోటీసులు రాకమునుపే మీడియాలో లీకులు ఇచ్చారు. సంక్షిప్త నివేదిక పేరిట అవాస్తవాలు, రాజకీయ కక్ష సాధింపులతో 60 పేజీలు వండి వార్చారు. నచ్చిన పేరాల లీకులు, నచ్చని నాయకులు బాధ్యులు అన్నట్లుగా నివేదిక తీరు ఉంది. ఒక వైపే చూసి, విని, నిలబడి ఇచ్చిన నిరాధార నివేదిక ఇది. అసెంబ్లీలో 665 పేజీల పూర్తి నివేదికను పెడితే వాస్తవాలను నిగ్గు తేల్చేలా నిలదీసి చీల్చి చెండాడతాం.

**అనుమతుల్లేని 'కొడంగల్'కు ఎలా శంకుస్థాపన చేస్తారు?**

కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా ఈ నివేదిక తప్పు పట్టింది. 11 కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు ప్రాజెక్టును ఆమోదించాయి. ప్రాణహితకు జాతీయ హోదా ఇవ్వాలని కేసీఆర్ గతంలో ప్రధానికి లేఖ రాశారు. ఏ అనుమతులు లేని కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్ ఎలా శంకుస్థాపన చేశారు? దీనిపై కూడా అసెంబ్లీలో దుమ్ము దులిపి అన్ని ఆధారాలు బయట పెడతాం. కానీ మైక్ కట్ చేయకుండా, సభను వాయిదా వేసుకోకుండా వాస్తవాలు చెప్పే అవకాశం మాకు ఇవ్వాలి. గతంలో దేశంలో వేసిన అనేక కమిషన్ల తరహాలోనే ఈ కమిషన్ నివేదిక కూడా న్యాయస్థానం ముందు నిలవదు.

**ప్రాజెక్టును పూర్తి చేసేందుకే మేడిగడ్డకు మార్పు**

తుమ్మిడిహెట్టి వద్ద ఏ ప్రాతిపదికన గతంలో బరాజ్‌ను ప్రతిపాదించారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. అక్కడ నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీనే చెప్పింది. అందుకే మేడిగడ్డకు మార్చాం. ప్రతిపాదిత 165 టీఎంసీల్లో ఎగువ రాష్ట్రాల వాటా ఉంది. దాన్ని కాంగ్రెస్ దాచిపెట్టింది. ప్రాణహిత%-%చేవెళ్లకు హైడ్రాలజీ అనుమతి ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్తోంది. కానీ 152 మీ. ఎత్తులో బరాజ్ నిర్మించవద్దని మహారాష్ట్ర స్పష్టంగా చెప్పింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పూర్తి కావాలన్న ఉద్దేశంతోనే తుమ్మిడిహెట్టి నుంచి మార్చాం. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున నిర్మించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు నిరూపిస్తే సీఎం పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్ సవాలు చేసినా నాటి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించ లేదు.

**అప్పట్లో ఖర్చు చేసింది రూ.3,700 కోట్లే..**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.11 వేల కోట్లతో 32 శాతం ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు పనులు పూర్తి చేసినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పాడు. కానీ ఈ ప్రాజెక్టు కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ.3700 కోట్లే. అందులోనూ మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారు. కేసీఆర్ వందేళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారు. నారాయణపేట%-% కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఏ అనుమతి ఉందని రేవంత్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టిండు. డీపీఆర్ లేకుండానే రేవంత్‌రెడ్డి పనులు ప్రారంభించాడు. ఎలాంటి అనుమతులు లేకుండానే బిల్లులు కూడా చెల్లించారు. దీనికి ఒక్క అనుమతైనా ఉంటే ఉత్తమ్ చూపించాలి. కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న రేవంత్ గందమల్ల రిజర్వాయర్‌కు కొబ్బరికాయ కొట్టి, మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తెస్తానని టెండర్లు పిలుస్తున్నాడు. కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయని. ప్రజల గుండెల్లో కేసీఆర్ దేవుడిలా నిలుస్తారు.

**రాజకీయ కుట్రతోనే ఎన్‌డీఎస్ఏ నివేదిక**

గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు మూడుసార్లు కుప్పకూలినా స్పందించని ఎన్‌డీఎస్ఏ మేడిగడ్డ బరాజ్‌లో చిన్న ఘటన జరగ్గానే వచ్చింది. రాజకీయ కుట్రతోనే నివేదిక ఇచ్చింది. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలితే కేసీఆర్‌ను బాధ్యులుగా చేస్తున్న వారు పోలవరం కట్టిన ఎన్‌డీఎస్ఏ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? పోలవరం కట్టిన ప్రధాని మోదీపై చర్య తీసుకుంటారా? శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం కూలిన ఘటనకు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ బాధ్యత వహించాలి.

**అధికారంలోకి రాగానే మరమ్మతులు చేస్తాం**

కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో బాగుంది. ప్రాజెక్టు ద్వారా రెండు పంటలు పండాయి. సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు సురక్షితంగా ఉన్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చెప్పాడు. మేడిగడ్డలో రెండు పియర్లు కుంగితే కాళేశ్వరం కూలిందని తప్పుడు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కుంగిన రెండు పియర్లను బాగు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణకు వరప్రదాయని అని నిరూపిస్తాం.

## రాత్రికి రాత్రి జీవోతో స్థానికులకే నష్టం..

-మొదటిపేజీ తరువాయి



వాదనలు సుమారు రెండున్నర గంటలకుపైగా విన్న అనంతరం తీర్పును తర్వాత వెలువరిస్తామని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ చంద్రన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. మెడికల్ కోర్సుల్లో ప్రవేశం కోసం అభ్యర్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేండ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివి ఉంటేనే స్థానికత వర్తిస్తుందంటూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 33 జారీచేసింది. ఆ జీవోలోని నిబంధన 3 (ఏ) చెల్లదంటూ హైదరాబాద్‌కు చెందిన కల్లూరి అభిరామ్ మరో 160 మంది గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి మార్గదర్శకాలు లేవని, వాటిని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 2024 సెప్టెంబర్ 5న హైకోర్టు తీర్పు చెప్పింది. దానిని రద్దు చేయాలంటూ తెలంగాణ సరార్ నిరుడు సెప్టెంబర్ 11న సుప్రీంలో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. సీజేఐ నే తృత్వంలోని ధర్మాసనం విచారణ పూర్తిచేసింది.

**అందరికీ నిబంధనలు తెలియకపోవచ్చు**

తెలంగాణలో వరుసగా నాలుగేండ్లు చదివితేనే మెడికల్ అడ్మిషన్లలో స్థానికత నిబంధన వర్తిస్తుందనే విషయం రాష్ట్రంలోని వారందరికీ తెలియకపోవచ్చునని ధర్మాసనం అభిప్రాయపడింది. ధనవంతుల పిల్లలు 11, 12వ తరగతులు విదేశాల్లో చదవి తిరిగి తెలంగాణకు వచ్చి స్థానికత కోరితే రాష్ట్రంలోని విద్యార్థులు నష్టపోతారన్న ప్రభుత్వ వాదనపై స్పందిస్తూ.. విదేశాల్లో చదివిన విద్యార్థులకు ఎన్ఆర్ఐ కోటా ఉందని గుర్తుచేసింది. స్థానికత నిబంధనల జీవో 33ను గత ఏడాది జారీచేసి దానిని వెంటనే అమలుచేయడానికి ముందు నాలుగేండ్ల గడువు అంటే 2028 వరకు ఇచ్చి ఉంటే అప్పటికే వేరే రాష్ట్రాలు/దేశాల్లో చదివిన విద్యార్థులు నష్టపోకుండా ఉంటారు కదా అనే కీలక ప్రశ్నను ప్రభుత్వం ముందుంచింది. జీవో జారీ చేయడానికి ముందే తెలంగాణ విద్యార్థులు వేరే రాష్ట్రాల్లో చదువుతూ ఉంటే.. జీవో వెలువడిన అనంతరం వారి పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

**జీవో జారీకి ముందే ఇతర రాష్ట్రాల్లో చదివితే**

ప్రభుత్వ జీవో 33 వల్ల విద్యార్థులు ముఖ్యంగా తెలంగాణలో పుట్టి అక్కడే టెన్త్ వరకు చదివిన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని విద్యార్థుల తరఫున సీనియర్ న్యాయవాదులు రాజేంత్ బసంత్, ఏఓఆర్ భబ్నాదాస్ వాదించారు. 'జీవో 33 కారణంగా తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినప్పటికీ ఇంటర్మీడియట్ వేరే రాష్ట్రంలో చదివితే స్థానిక కోటా దకడం లేదు. 11, 12వ తరగతులను తెలంగాణలో చదవని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఏడాది జీవో 33 జారీ చేసి నీట్ రాయడానికి ముందు నాలుగేండ్లు వరుసగా తెలంగాణలో చదివి ఉండాలనే నిబంధన విధించడం చెల్లదు. నాలుగేండ్ల గడువు ఇచ్చి నిబంధనను అమలు చేయాలి. ఈ జీవో వస్తుందనే విషయం తెలియక అప్పటికే వేరే రాష్ట్రాలు లేదా విదేశాల్లో రెండేండ్లు చదివి ఉంటే అన్యాయంగా నష్టపరిచిన అపకీర్తి రాష్ట్ర ప్రభుత్వానికే దకుతుంది. నీట్‌లో స్థానిక కోటా దకక నష్టపోతున్నారు. తల్లిదండ్రుల ఉద్యోగం కారణంగా కేరళ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ సీట్లలో అర్హత సాధించిన సంఘటనలు ఉన్నాయి' అని తెలిపారు.

**తెలంగాణ వాళ్ల కోసమే..**

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనం కోసమే రాష్ట్ర ప్రభుత్వం నివాస నిబంధనను తీసుకువచ్చిందని సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. 'ధనవంతులు అమెరికా, లండన్, దుబాయ్ వంటి దేశాలకు వెళ్లి చదువుకుంటారు. ఆ విధంగా విదేశాలకు వెళ్లి 11, 12 తరగతులు చదివిన వాళ్లు అతి సులభంగా మెడికల్ సీటు పొందుతారు. దీనివల్ల తెలంగాణలో చదివిన విద్యార్థులకు నష్టం జరుగుతుంది. తెలంగాణ స్థానికతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం. ఈ క్రమంలోనే జీవో 33 తెచ్చాం. విదేశాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి చదువుకుని తిరిగి ఇకడికి వచ్చి స్థానికులమని అంటే ఎలా? ఏపీ విభజన చట్టం–2014లో ఆ నిబంధనకు కటాఫ్ ఉంది. ఐఏఎస్/ఐపీఎస్ ఇతర ఉద్యోగాల్లో పేరెంట్స్ డిప్యూటేషన్‌పై ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వాళ్ల పిల్లలు వేరే చోట చదివినప్పటికీ వాళ్లకు స్థానికత వర్తిస్తుంది' అని పేర్కొన్నారు. వాదనలపై స్పందించిన ధర్మాసనం.. జీవో 33ను 2028 నుంచి ఎందుకు అమలు చేయకూడదని ప్రశ్నించింది. ఏపీ విభజన చట్టం పదేండ్ల వరకే అయినా అందరికీ ఆర్టికల్ 371(డీ) లోని అం శాలు తెలియకపోవచ్చునని వ్యాఖ్యానించింది, 2024లో జీవో 33 తెస్తే.. రాబోయే నాలుగేండ్లలో బయట చదివే విద్యార్థులకు నష్టం జరుగుతుంది కదా అని ప్రశ్నించింది. దీనిపై సింఘ్వీ స్పందిస్తూ, హర్యానా, అస్సాం వంటి రాష్ట్రాల్లో స్థానికత నిబంధన అమల్లో ఉందని తెలిపారు.

**చదువుకోని తల్లిదండ్రులకు ఎలా తెలుస్తుంది?**

ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడుల్లో స్థానికత నిబంధనలు ఉన్నాయని కాళోజీ మెడికల్ వర్సిటీ తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ వాదించారు. ఏపీ విభజన తర్వాత విభజన చట్టం–2014లోని సెక్షన్ 95, రాజ్యాంగంలోని అధికరణం 371 (డీ) ప్రకారం పదేండ్ల వరకే తెలంగాణ, ఏపీ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో సమాన అవకాశం ఉంది. ఆ తర్వాత స్థానికతపై విధిగా నిబంధనలు ఉండి తీరాలి. పదేండ్ల కాలం ముగిసినందున తెలంగాణ సరార్ జీవో 33 తెచ్చింది.. అని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, 48 ఏండ్లు అంటే 1974–2014 వరకు అమల్లో ఉన్న స్థానికత నిబంధనను మార్పు చేస్తే 2025లోని విద్యార్థులకు ఎలా తెలుస్తుందనీ ప్రశ్నించింది. అన్ని పక్షాల వాదనలు పూర్తి కావడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

# న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా?

-మొదటిపేజీ తరువాయి

చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం ఎన్ని అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందో కమిషన్ విచారణలో బయటపడింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు బండారం బట్టబయలైంది. అందుకే తేలు కుట్టిన దొంగల్లా.. హరీశ్‌రావు మళ్లీ కల్ల'ల్లి కబుర్లు చెప్తున్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించింది. అది రేవంత్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాసిన రిపోర్టు కాదనే విషయాన్ని హరీశ్‌రావు మరిచిపోయినట్లున్నారు.

**ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు..**

కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటి నుంచి డిజైన్లు, నిర్మాణంలో లోపాలు, మేడిగడ్డ బరాజ్ కుంగుబాటు వరకు అవకతవకలన్నింటిపై కమిషన్ సమగ్రంగా విచారణ జరిపింది. ఎవరెవరు తప్పులు చేశారో.. ఎవరెవరు అందుకు బాధ్యులనే వివరాలను నివేదికలో వెల్లడించింది.

మేమేం తప్పు చేయలేదంటూ మీ పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు? ఇప్పుడు పార్టీ ఆఫీసులో పెడబొబ్బలు పెడుతున్న హరీశ్‌రావు.. ఆరోజు కమిషన్ ముందు ఎందుకు ఈ వివరాలు చెప్పుకోలేదు?..' అని ఉత్తమ్ నిలదీశారు.

**ప్రభుత్వం చర్యలపై భయం పట్టుకుంది..**

'హరీశ్ అబద్ధపు సాక్ష్యాలు, బుకాయింపులన్నీ.. న్యాయ వ్యవస్థ ముందు అబద్ధాలుగా తేలిపోయాయి. ఆయన చేసిన తప్పులన్నీ బయటపడ్డాయి. కేసీఆర్ పాత్ర ఏమిటో, హరీశ్‌రావు చేసిన ఘనకార్యాలేమిటో కమిషన్ విచారణలో తేలిపోయాయి. దాంతో ఇప్పుడు ప్రభుత్వం ఈ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే భయం వాళ్లను వెంటాడుతోంది. అందుకే కమిషన్‌ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారు.

**అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం**

ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై మా ప్రభుత్వానికి గౌరవముంది. అందుకే అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించేందుకు సిద్ధంగా ఉంది. కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు.. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించింది.

ఫార్మ్ హౌస్‌లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్‌లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలి. ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకుని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలి. మీరు వేలకోట్ల అవినీతి చేస్తే ఒప్పు,.. మేం విచారణ చేసి నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా?..' అని మంత్రి ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే హక్కే లేదు..**

'కమీషన్ల కక్కుర్తితో ప్రజలను, రైతులను పదేళ్ల పాటు మోసం చేశారు, ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతులు ఇస్తే దాచిపెట్టారు. నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బరాజ్‌ల నిర్మాణం వద్దని చెపితే తొక్కిపెట్టారు. బరాజ్‌లు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారు. కుంగి పోయే ప్రాజెక్టు కట్టినందుకు సిగ్గుపడాల్సింది పోయి హరీశ్‌రావు కొత్త రికార్డు సృష్టించారు. జనం చెవిలో పువ్వులు పెట్టే ప్రయత్నం చేశారు. ఒక్క మాట కూడా నిజం చెప్పకుండా మరోసారి డూప్ ప్రజెంటేషన్ ఇచ్చారు.



నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టుకు ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో ఇచ్చారు. మా ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లు కూడా ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు. కేబినెట్ ఆమోదం లేకుండానే మామా అల్లుళ్లు సంతకాలు చేసుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి.. తెలంగాణ ప్రజలను దగా చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పాతరపెట్టి, ఆర్థికంగా లక్ష కోట్ల దుర్మార్గానికి ఒడిగట్టిన బీఆర్ఎస్ నేతలకు నైతికంగా మాట్లాడే హక్కే లేదు..' అని ఉత్తమ్ విమర్శించారు.

# ఉత్తర కాశీలో ఉత్పాతం

ఉత్తర కాశీ

ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ధరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టుకుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు వరదల్లో కొట్టుకుపోయాయి. 60 నుంచి 70 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. కనీసం నలుగురు మరణించారు. మరో 12 మందిదాకా శిథిలాల కింద ఉండి ఉంటారని భావిస్తున్నారు. ఖీర్ గంగా నది పరీవాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. అతి వేగంగా ధరాలీ గ్రామంలోకి దూసుకొచ్చింది. దీంతో 3, 4 అంతస్తుల భవనాలూ పేకమేడల్లా కుప్పకూలి వరదలో కొట్టుకుపోయాయి. ధరాలీలో 20 నుంచి 25 హొటళ్లు, హోంస్టేలు వరదలో కొట్టుకుపోయాయి. ఈ గ్రామానికి సమీపంలోని కొండకు మరోవైపున చీలిపోయిన వరద.. సుక్కీ గ్రామాన్నీ ముంచెత్తింది. ఈ ప్రాంతంలో వర్షాలు మంగళవారం మధ్యాహ్నానికీ ఆగలేదు. దీంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలా మంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకునే మార్గం లేకపోయిందని వివరించారు. వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడటంతో 163 రోడ్లు మూసుకుపోయాయి. అందులో 5 జాతీయ, 7 రాష్ట్ర, 2 సరిహద్దు రహదారులున్నాయి.
సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాయి. మిగిలిన ప్రాంతాల నుంచి సహాయక బృందాలు చేరుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
ధరాలీలో 40 నుంచి 50 ఇళ్లు కొట్టుకుపోయాయని



ఉత్తరాఖండ్ ముఖ్య కార్యదర్శి ఆర్‌కే సుధాంశు తెలిపారు. హెలికాప్టర్ వెళ్లడానికీ వాతావరణం సహకరించడం లేదని వెల్లడించారు.
ఆకస్మిక వరదలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి. బురద కొట్టుకువచ్చిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయి.
ఉత్తర కాశీలో ఆకస్మిక వరదలపై ప్రధాని మోదీ స్పందించారు. చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. సీఎం ధామితో మాట్లాడారు. ఏడు సహాయక బృందాలను పంపుతున్నట్లు ఆయనకు తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.
సహాయక చర్యలకు 150 మంది సైనికులను ఘటనా స్థలానికి పంపినట్లు సైన్యం ప్రకటించింది.

# సాగర గర్భంలో.. రహస్యాల అన్వేషణ

చంద్రుడు, అంగారకుడి గురించి తెలిసినంతగా మనకు సముద్రాల గురించి అవగాహన లేదు. అత్యంత స్వచ్ఛమైన, మనిషి నీడ కూడా తాకని వాతావరణాలే కాదు.. మనకు తెలియకుండా దాగి ఉన్న విలువైన వనరులు సైతం విశాలమైన సముద్రాల్లో నిక్షిప్తమై ఉండొచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. సముద్రం లోపల ఉన్న ఈ విస్తారమైన ప్రాంతాలను అన్వేషించే ప్రయత్నంలో మనదేశం సాహసోపేత 'డీప్ ఓషన్ మిషన్ 'కు శ్రీకారం చుట్టింది. ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లాను పంపినట్టే.. సముద్ర గర్భంలోకి మనుషులను పంపే దిశగా సముద్రయాన్ ప్రాజెక్టుతో అడుగు ముందుకేసింది. భారత సముద్ర జలాల పరిధిలో విలువైన ఖనిజాలు, ఇంధన వనరులు, ప్రత్యేక జీవవైవిధ్యం వెలికితీయడం లక్ష్యంగా సముద్రయాన్ ప్రాజెక్టు ప్రారంభం అయింది. లోతైన సముద్ర అన్వేషణకు సంబంధించి సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ ఐఓటీ), భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు మత్స్య%–%6000 వాహనం అభివృద్ధి చేశారు. ఇటీవలే ఈ వాహనానికి కీలక వెల్డింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు.
లక్ష్యాన్ని సాధించడానికి..: 'ప్రస్తుతం మహాసముద్రాల గురించి మనం అర్థం చేసుకున్నది కేవలం 5 శాతమే. 95 శాతం ఇప్పటికీ రహస్యంగానే ఉంది. విశాలమైన సముద్రపు అడుగుభాగాన్ని అర్థం చేసుకోవడానికి మరిన్ని అన్వేషణలు అవసరం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి భారత్‌కు సముద్రయాన్ మిషన్ తోడ్పడుతుంది' అని మిషన్ ను చేపట్టిన భారత ప్రభుత్వ భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ భావిస్తోంది.
ఈ మిషన్ లో భాగంగా మనుషులను సముద్రమట్టానికి 6,000 మీటర్ల లోతుకు పంపుతారు. గుండ్రని సబ్‌మెర్సిబుల్ నౌక అయిన మత్స్య%–%6000 ద్వారా సముద్రపు లోతుల్లోకి వెళ్లి పరిశోధనలు సాగిస్తారు. నౌక వ్యాసం 2,260 మిల్లీ మీటర్లు. 80 మిల్లీ మీటర్ల మందంతో నౌక గోడ తయారైంది. టైటానియం%–%మిశ్రమంతో రూపొందిన గోడలు తీవ్రమైన బాహ్య ఒత్తిళ్లను, %–%3 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలను తట్టుకోగలవు.

**ఇప్పటికే పలు పరీక్షలు..:**
సముద్రంలో జీవ, నిర్జీవ వ్యవస్థలను అంచనా వేయడానికి, లోతైన సముద్ర పర్యాటకానికి గల అవకాశాలకు కొత్త దారులు తెరుస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రయోగం దశలవారీగా చేపట్టేలా ప్రణాళిక రచించారు.
సిబ్బందితో, అలాగే సిబ్బంది లేకుండా ఈ వాహనంతో 2025 జనవరి, ఫిబ్రవరిలో పలు పరీక్షలు పూర్తి చేశారు. 500 మీటర్ల లోతుకు వెళ్లే కీలక పరీక్ష 2025



చివరి నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ పరిధిలో మత్స్య%–%6000 వాహనం వెళ్లి రావడానికి 8 గంటల సమయం పడుతుంది. ముఖ్యమైన ఇంధన, ఖనిజ వనరులు అయిన మీథేన్ , కోబాల్ట్ అన్వేషణ సైతం సాగిస్తారు.

**రూ.4,077 కోట్ల నిధులు..**
డీప్ సీ మైనింగ్ మెషీన్ డిజైన్ సైతం పూర్తి అయింది. గత ఏడాది అండమాన్ సమీపంలో 1,173 మీటర్ల లోతుకు వెళ్లి 100 కిలోలకుపైగా కోబాల్ట్ ఆధారిత పాలీమెటాలిక్ నోడ్యూల్స్‌ను (లోహపు రాళ్లు) ఈ మెషీన్ సేకరించింది. ఈ ప్రాంతంలో 47 లక్షల టన్నుల నికెల్, 42.9 లక్షల టన్నుల కాపర్, 5.5 లక్షల టన్నుల కోబాల్ట్, 9.25 కోట్ల టన్నుల మాంగనీస్ నిల్వలు ఉన్నట్టు అంచనా వేశారు. ఇక సర్వే, అన్వేషణ కోసం పరిశోధన నౌక నిర్మించేందుకు ప్రభుత్వం ఆర్డర్ చేసింది. కేవలం ఈ నౌక కోసం రూ.1,277 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సముద్ర జీవశాస్త్ర అధ్యయనం కోసం అధునాతన మెరైన్ సెంటర్ రూ.692 కోట్లతో తమిళనాడులో ఏర్పాటుచేస్తున్నారు. కేంద్రం డీప్ ఓషన్ మిషన్ కు 2021%–%2026 మధ్య రూ.4,077 కోట్లు వెచ్చించనున్నట్టు ప్రకటించింది. ఈ ఏడాది మార్చి నాటికి సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేశారు. హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్లు, పశ్చిమ హిందూ మహాసముద్రంలో 10,000 చ.కి.మీ. పరిధిలో సర్వే, అన్వేషణ కొనసాగిస్తారు.
' మత్స్య%–%6000 వాహనం 6,000 మీటర్ల లోతులో 12 గంటల వరకు నిరంతర కార్యకలాపాలు సాగించేలా రూపొందుతోంది.
' హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్లు, పశ్చిమ హిందూ మహాసముద్రంలో 10,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే, అన్వేషణ చేపడతారు.
' సిబ్బందితో, అలాగే సిబ్బంది లేకుండా ఈ వాహనంతో 2025 జనవరి 22 నుంచి ఫిబ్రవరి 14 వరకు పలు పరీక్షలు పూర్తి చేశారు.
' అండమాన్ సమీపంలో 47 లక్షల టన్నుల నికెల్, 42.9 లక్షల టన్నుల కాపర్, 5.5 లక్షల టన్నుల కోబాల్ట్, 9.25 కోట్ల టన్నుల మాంగనీస్ నిల్వలు ఉన్నట్టు ప్రాథమికంగా అంచనా వేశారు.
' దశలవారీగా పరీక్షలు పూర్తి చేసుకుని 2026 చివరినాటికి మిషన్ కార్యరూపంలోకి రానుంది.

**2026 చివరినాటికి..**
మత్స్య%–%6000 వాహనం 6,000 మీటర్ల లోతులో 12 గంటల వరకు నిరంతర కార్యకలాపాలు సాగించేలా రూపొందుతోంది. అలాగే లోతైన నీటి పరిశీలన, అన్వేషణను నిర్వహించడానికి అత్యవసర సమయాల్లో 96 గంటల వరకు పనిచేయగలిగే సామర్థ్యమూ దీని ప్రత్యేకత. దేశీయంగా అభివృద్ధి చేసిన వెయ్యికి పైగా విడి భాగాలు, వందలాది సాంకేతికతలు వాహన తయారీలో వినియోగించారు. 25 టన్నుల బరువుండే ఈ అత్యాధునిక వాహనంలో ముగ్గురు ప్రయాణించొచ్చు. దశలవారీగా పరీక్షలు పూర్తి చేసుకుని 2026 చివరినాటికి మిషన్ కార్యరూపంలోకి రానుంది. డీఆర్‌డీఓ, ఐఐటీలు, భారత నావికా దళం, మిశ్ర ధాతు నిగమ్ తదితర సంస్థలు కూడా ఈ మిషన్ లో పాలుపంచుకున్నాయి.

## 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

## సంబంధాలు ఉన్నత స్థాయికి

న్యూఢిల్లీ

భారత్, ఫిలిప్పీన్స్ దేశాలు ఇష్టపూర్వకంగా మిత్రులుగా, విధిలిఖితం వల్ల భాగస్వాములుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన మంగళవారం ఢిల్లీలో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్ జూనియర్‌తో భేటీ అయ్యారు. భారత్%–%ఫిలిప్పీన్స్ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించారు. రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని తీర్మానించారు. మోదీ, ఫెర్డినాండ్ సమావేశం సందర్భంగా తొమ్మిది ఒప్పందాలపై భారత్, ఫిలిప్పీన్స్ సంతకాలు చేశాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటన, అమలు.. రెండుదేశాల సైన్యాల మధ్య చర్చలకు సంబంధించిన నియమ నిబంధనలు.. అంతరిక్ష రంగంలో సహకారానికి సంబంధించి ఈ ఒప్పందాలు కుదిరాయి. భేటీ అనంతరం ప్రధాని మోదీ, అధ్యక్షుడు ఫెర్డినాండ్ మీడియాతో మాట్లాడారు. హిందూ మహాసముద్రం నుంచి పసిఫిక్ సముద్రం దాకా రెండు దేశాలు ఉమ్మడి విలువలతో ఐక్యంగా పని చేస్తున్నాయని మోదీ ఉద్ఘాటించారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతోపాటు 'మహాసాగర్'లో ఇండియాకు ఫిలిప్పీన్స్ అత్యంత కీలకమైన భాగస్వామి అని స్పష్టంచేశారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సౌభాగ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇండో%–%పసిఫిక్‌లో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు. భారత్%–%ఫిలిప్పీన్స్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని నిర్ణయించడం పట్ల చాలా గర్విస్తున్నామని వ్యాఖ్యానించారు. కీలక రంగాల్లో పరస్పర సహకారానికి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రత్యేక స్టాంప్ విడుదల**
భారత్%–%ఫిలిప్పీన్స్ సంబంధాలకు 75 ఏళ్లు పూర్తి కాబోతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్మారక తపాలా బిళ్లను మోదీ, ఫెర్డినాండ్ విడుదల చేశారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిపక్షాలది స్వీయ విధ్వంసం

దిల్లీ




'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు పట్టుబట్టి విపక్షాలు తమను తామే దెబ్బతీసుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ఈ అంశంపై ప్రత్యేక చర్చలో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం ముందు నిలవలేక ఓటమి పాలయ్యారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని కూడా వారు వినియోగించుకోలేకపోయారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మంగళవారం ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. దేశ భద్రత విషయంలో విపక్షాల ధోరణి, నేతల్లో అభిప్రాయ భేదాలు పార్లమెంటు చర్చలో బయటపడ్డాయని, ఇలాంటి ప్రతిపక్ష నేతలను ఇంకెక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. ఎప్పుడూ రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు తాము అధికారంలో ఉన్నప్పుడు జమ్మూకశ్మీర్‌లో దానిని అమలుచేయలేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో కూటమిలోని పార్టీల కంటే భాజపా బలహీనంగా ఉందని, అలాంటిచోట ఎన్డీయే పక్షాలు వివిధ కార్యక్రమాల్లో ఉమ్మడిగా పాల్గొనాలని సూచించారు. దేశ సార్వభౌమత్వం, రక్షణల గురించి చిన్నపిల్లాడిలా, నిరాధారంగా వ్యాఖ్యలు చేసే నేతకు సుప్రీంకోర్టు తగిన పాఠం చెప్పిందని పరోక్షంగా రాహుల్‌గాంధీని విమర్శించారు

## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుం టున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం?రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023–24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024–25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా పాత్ర



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హెూం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హెూదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హెూం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకు రావాలను కుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా (2004–2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009–2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేక పోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేక పోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేక పోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలి లోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హెూం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హెూం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్య నాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు. కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హెూం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు.

# అణ్వాయుధాలు విశ్వశాంతికి విఘాతమా?



రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగష్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన "లిటిల్ బాయ్" అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారిపోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియోధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై "ఫ్యాట్ మ్యాన్" అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున "హిరోషిమా దినం" పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది. "మాన్‌హట్టన్ ప్రాజెక్టు"లో భాగంగా వాడిన 'లిటిల్ బాయ్' అనబడే యురేనియం గన్–టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన 'ఫ్యాట్ మ్యాన్' అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది. అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణుశక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్ప మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

## ఆ ఒక్కటీ నేర్చుకుంటే..?


# ఏఐతో నో రిస్క్!

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు.. న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు. నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి. ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

# స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలు పెంచరాదు

- సీపీఐ, సీపీఎం ధర్నా.

**ధర్మవరం ఆగస్టు 05(జన సూర్య (శ్రీ):-** స్మార్ట్ మీటర్లు బిగించ రాదని, విద్యుత్ చార్జీలు పెంచరాదని మంగళవారం వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జంగాలపల్లి పెద్దన్న, సీ పీ ఎం పార్టీ నాయకులు ఎస్హెచ్ భాష, ఏ. మారుతి సీపీఐ నాయకులు పీ. రవి కుమార్, వై రమణ, సీ ఐ టీ యూ నాయకులు జే వీ రమణ, టి ఆయుబ్ ఖాన్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల ప్రచార సందర్భంగా రైతులకు, ప్రజలకు, వ్యాపారుల కు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లు పగలకొట్టండి అని పేర్కొన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమం సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందని, ఆ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ నమ్మి అధికారం కట్టబెట్టడం జరిగింది.అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పూర్తి స్థాయిలో స్మార్ట్ మీటర్లు బిగించడం హేయమైన చర్య అన్నారు. 2023 ,2024 సంవత్సరాల కు గాను వాడుకున్నవిద్యుత్ పై 15,485 వేల కోట్ల రూపాయల నూప్రజల పైఅదనపు భారంమోపిందన్నారు. ప్రతి నెల వాడుతున్న విద్యుత్ పై సర్దుబాటు చార్జీలు విధించవద్దని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది. గత 5సంవత్సరాలుగా వై ఎస్సార్ ప్రభుత్వం వసూలు చేసిన విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే దాదాపు గా 27వేల కోట్ల రూపాయలు వసూలు చేయటం సిగ్గుచేటు అన్నారు.ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని చెప్పడం జరిగిందని, స్మార్ట్ మీటర్లు బిగించడం సమస్య కాదా అని పాలక ప్రభుత్వాన్ని నిలదీసున్నామన్నారు. చేనేత కార్మికుల కు 24వేల రూపాయలు ఆపడం సమస్య కాదా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలోకి పోవటం సమస్య కాదా అని ఈ ప్రభుత్వాన్ని నిలదీసున్నామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు సమస్య




కాదా, పెండింగులో ఉన్న గృహాల బిల్లుల చెల్లింపు సమస్య కాదా, టిడ్కో గృహాలనిర్మణం పూర్తి కాకపోవటం సమస్య కాదా ఇలా అనేక రకాల సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ఇటువంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఏ డి ఏ ఈ లకు వినతి పత్రం అందజేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎల్ నారాయణ, జి హరి, ఏ ఖాదర్ బాషా, వి వెంకట స్వామి, సుబ్రమణ్యం, జలీవుల్లా, అబ్బాస్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు రాజా,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగంలో పాల్గొన్న అర్చకులకు ప్రశంస పత్రాలు



**పెబ్బేరు ఆగస్టు 05 ప్రభాత సూర్య** వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని మంగళవారం సాయిబాబా ఆలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. అనంతరం జూలై నెలలో హైదరాబాద్ తుల్జా భవన్లో నిర్వహించిన చండీ, కుబేర, పాశువత యాగం విజయవంతం అయినందుకు జిల్లా అర్చకులకు జిల్లా అధ్యక్షులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో నటరాజ్,ఎం రవీంద్రరావు,బాల లింగయ్య,విరాట చార్యులు,శ్రీహరి,దిలీప్,పల్ల విజయ్ కుమార్,శర్మ,స్వామి, మరియు మండల ఇన్చార్జులు తోటి అర్చకులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

సీజ్ చేసిన ఎస్ఐ యుగంధర్ రెడ్డి




**పెబ్బేరు ఆగస్టు 05 ప్రభాత సూర్య** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రాంపురం గ్రామానికి చెందిన మూడు ట్రాక్టలను పెబ్బేరు పోలీసులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు. ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ మధు,కరుణాకర్ గౌడ్ మండలంలోని రంగాపురం బస్టాండ్ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆపి ఇసుకను తరలించడానికి అనుమతుల గురించి అడగగా వారు ఎలాంటి పర్మిషన్ కాగితాలు చూపించలేదు, పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన షేక్ నబీషా, డ్రైవర్ చాకలి ఉదయ్,ఓనర్ గుజ్జుల విషు?,భూపాణి రాజేష్ లపై కేసు నమోదు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి






మండల వైద్యాధికారి డా.ప్రవళిక

**పెబ్బేరు ఆగస్టు 05 ప్రభాత సూర్య** 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని మండల వైద్యాధికారి డా. ప్రవళిక, పల్లె దవాఖాన డా. సుధారాణి సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణపై మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రంలో నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను అందజేయాలని వైద్య సిబ్బందికి తెలిపారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ప్రవళిక మాట్లాడారు. నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని గ్రామాలలోని వైద్య సిబ్బందికి తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొనమని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్మికులు శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

జీతం రూ.26,000 లుగా చెల్లించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు

**తుర్కయంజాల్,ఆగస్టు 05, ప్రభాత సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల యొక్క శ్రమను గుర్తించడం లేదని ఎన్నికల సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను అమలు చేయాల్సింది పోయి కార్మికులను శ్రమ దోపిడి కి గురి చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం నాడు పుర మున్సిపాలిటీ లోని ఫంక్షన్ హాల్లో ఉపాధ్యక్షులు డి. కిషన్, టి. నర్సింహాల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి. కవిత, మధ్యాహ్న భోజనం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న, మెడికల్ హెల్త్ రాష్ట్ర కార్యదర్శి బలరామ్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. యాదగిరి, సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్. ఎల్లేష్, జె. పెంటయ్య, బాబు పాల్గొన్నారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని, సం?ల తరబడి విధులు నిర్వహించిన పనికి భద్రత లేదని, పర్మినెంట్కు నోచుకోవడం లేదని, చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, కనీస వేతనాల అమలుతో పాటు 2వ




పిఆర్సిలో మినిమం బేసిక్ రూ.26,000 లుగా నిర?యించి కార్మికులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సం?లు పైబడిన వారు మరణించిన కార్మికుల స్థానంలో ఎలాంటి షరతులు లేకుండా వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, పారిశుద్ధ్య పనులకు మున్సిపల్ కార్మికులు ఉదయం 5 గంటలకే పనికి రావాలని ఒత్తిడి చేస్తున్నారని, ఇకనుండి ఈ పద్ధతి మానుకోవాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, అన్ని మున్సిపాల్టీల్లో ఒక్కపూట పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుంటే రేవంత్రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల సమ్మె సెగ తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర 5వ మున్సిపల్ మహాసభలు సెప్టెంబర్ 19,20 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సభలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

# చౌటుప్పల్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

-తల్లి మృతి,కొడుకు కోడలుకు గాయాలు

-చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్









**చౌటుప్పల్.ఆగస్టు 05. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం,బొర్రలగూడెం స్టేజ్ వద్ద జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, చిరుకూరపాడు గ్రామంకు చెందిన మధిరాల గోవిందమ్మ (64), ఆమె కుమారుడు మదిరాల ప్రవీణ్ కుమార్ (36), కోడలు మధిరాల సుమతి (28) లు ఈనెల 4వ తేదీ రాత్రి సుమారుగా 9:30 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు నుండి వాళ్ళ కొత్త కారు టి ఆర్ నెంబర్ టి 0 725 ఏపీ 7928 ఏఎక్స్ స్కోడా కారులో బయలుదేరి హైదరాబాదులోని ఈసీఐఎల్ కు వస్తుండగా విజయవాడ -హైదరాబాద్ వెళ్లే మార్గమధ్యంలో ఈనెల 5వ తేదీ మంగళవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల సమయంలో చౌటుప్పల్ మండలం బొర్రలగూడెం స్టేజి వద్దకు వచ్చేసరికి అక్కడ రోడ్డు పక్కన డబ్ల్యూ బి 23 డి 1674 నెంబర్ గల లారీని డ్రైవర్ ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా అజాగ్రత్తగా లారీని జాతీయ రహదారి పక్కన ఆపడం వల్ల ప్రవీణ్ కుమార్ తన కారును అదుపు చేయలేకపోవడంతో రోడ్డు పక్కన ఎటువంటి ముందస్తు సిగ్నల్ ఇవ్వకుండా ఆగి ఉన్న లారీని వెనుక భాగం నుండి కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మధిరాల గోవిందమ్మకు చాతిలో బలమైన గాయాలు కావడం వల్ల ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు సీఐ తెలిపారు. మృతురాలి కోడలు మధిరాల సుమతికి తల నుదుటికి, ఎడమ చేతికి గాయాలైనట్లు సిఐ తెలిపారు. మృతురాలి శవాన్ని పోస్టు మాస్టరం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలి బంధువు మధిరాల నారాయణ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మధ కుమార్ తెలిపారు.

## మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని, కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు.. డయాలసిస్ కేంద్రాన్ని, రోగుల ఓపీలను, ఆసుపత్రి రికార్డులను ఆమె పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా విధ్యులకు హాజరు కావాలని ఆమె సూచించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. తల్లి శిశువు మరణాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు.. అనంతరం మండలంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలను, వంటగది, తరగతి గదులను, పాఠశాల రికార్డులను, అలాగే నూతనంగా చేపడుతున్న గదుల పనుల పురోగతిని ఆమె పరిశీలించారు.. సందర్భంగా విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చదువు పైన దృష్టి సారించే విధంగా చూడాలని అధ్యాపకులకు సూచించారు.. ఆమె వెంట ఆర్డిఓ శ్రీదేవి, డీఎంహెచ్వో మాత ృనాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, సూప సూపరింటెండెంట్ శంకర్ నాయక్, కానిస్టేబుళ్లు శిరీష ప్రశాంత్ ఉన్నారు..

## ఠాగూర్ చికెన్ కబాబ్ సెంటర్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ.



**ఉరవకొండ ఆగస్టు 05, (జన సూర్య (శ్రీ) :** పట్టణంలోని టవర్ క్లాక్ దగ్గర్లో గల ఠాగూర్ చికెన్ కబాబ్ సెంటర్ నందు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు . నాసిరకం కాలం చెల్లిన చికెన్ రంగు నూనె ఉన్నాయని నిర్వాహకులు పైన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు చేసినందున తనిఖీలు నిర్వహించారు. బాధితుడు అఖిల్ కుమార్ ఫిర్యాదు స్పందించి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉరవకొండ రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి, నిర్వాహకులకు నోటీసులు అందించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపట్ల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, రెవెన్యూ అధికారులు, బాధితుడు అఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు రూ.2.65కోట్ల అప్పులు మంజూరు

టీజీ క్యాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్, కొత్తకూర్మ సత్తయ్య



**తుర్కయంజాల్,ఆగస్టు 05, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ ఎఫ్ఎస్సీఎస్ పీఏసీ కమిటీ సమావేశాన్ని చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 23మందిని నూతన సభ్యులను ఎన్నుకున్నారు. 24మందికి రైతులకు రూ.2.65కోట్ల అప్పులు మంజూరు చేశారు. వీటితో పాటు 2024- 25 ఆర్థిక సంవత్సర ఆడిట్ను ఆమోదించారు. 2025- 26 సంవత్సరంలోని మూడు నెలల ( 1 మే నుండి 31జులై ) జమా ఖర్చులను ఆమోదించారు. అనంతరం ఆయన సత్తయ్య మాట్లాడుతూ రైతును లాభసాటిగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్ చార్జ్ కమిటీ సభ్యులు కొత్త రాంరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృషా?రెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, సంఘ సెక్రటరీ వై.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలోని మీసేవ సెంటర్ల అధిక వసూళ్లపై ఫిర్యాదు



**ప్రభాత సూర్య ప్రతినిధి (మర్రిగూడ)** మర్రిగూడ మండలంలోని మీసేవ కేంద్రాలు ప్రభుత్వం నిర?యించిన దానికంటే ఎక్కువ , రుసుము వసూలు చేస్తున్నాయని ఆంబోతు సుమన్ అనే వ్యక్తి మర్రిగూడ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు, అధిక వసూలు ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేయడ మేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు దీనిపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నాను

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మిస్తాం

-సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్.ఆగస్టు 5. ప్రభాత సూర్య:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని అన్నారు.యాదాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ కి బలమైన పునాదులు ఉన్నాయని,తాత్కాలికం గా కొన్ని ఒడిదుడుకులు ఎందుర్కొన్నప్పటికి వాటన్నింటినీ తట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వెళ్తామని అన్నారు.సీపీఐ పార్టీకి ఈ జిల్లాలో అనేక త్యాగాలు చేసిన చరిత్ర ఉందనిఅన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో అనేక సమస్యలు కొట్టుమిట్టడుతున్నాయని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయాలని లేని యెడల సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం చౌటుప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో నూతనంగా యాదాద్రి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్ రెడ్డిని , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పల్లె శేఖర్ రెడ్డిని, జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్యలను ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి



పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, కుంటి పాపయ్య,సింగపంగ బుచ్చయ్య, రోషణ గారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ కు ఘన సన్మానం



**చౌటుప్పల్.ఆగస్టు 05. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా ఎన్నికైన సిలువేరు శ్రీనివాస్ ని బీజేపీ నల్లగొండ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి లు మంగళవారం వారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుమ్మర్ల హక్కుల కోసం, కుమ్మర్ల సంక్షేమం కోసం పోరాడాలని వారు కోరారు. ప్రభుత్వంలో కుమ్మర్లకు సరైన ప్రాతినిధ్యం లభించడం కోసం నిరంతరం కృషి చేయాలని, అణగారిన కులాలు రాజకీయ చైతన్యం పెంచుకొని, తమ జాతి అభివృద్ధి కొరకు ప్రజల గొంతుగా నిలవాలన్నారు. సిలివేరు శ్రీనివాస్ ఇంకా ఉన్నతంగా ఎదిగి రేపటి తరానికి ఆదర్శంగా వుండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల కుమ్మర్ల సంఘం కన్వీనర్ సిల్వేరు శ్రీనివాస్ మాట్లాడుతూ... చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న కుమ్మర్లను చైతన్యం చేయడంలో ముందుంటానని, కుమ్మర్ల హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకన్ని సీట్లు కేటాయించాలి? గోపి రజక

ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకమై మన ఓటు మనవాళ్లకే వేసుకోవాలని ? దన్వాడ చంద్రశేఖర్





**నారాయణపే, ఆగష్టు 05( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకమై మన ఓటు మనవాళ్లకే వేసుకోవాలని గోపి రజక పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు దన్వాడ చంద్రశేఖర్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా గౌరవ సలహాదారులు ఎల్లప్ప సార్,వెంకటప్ప సార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండి మా సత్తా ఏంటో గెలిచి చూపిస్తామని వారన్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆమోదించిన తర్వాతే స్థానిక సంస్థల ఎలక్షన్స్ కు పోవాలని అన్నారు. బీసీలు చాలా చైతన్యం అయ్యారు కాబట్టి రానున్న రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి గోపాల్,జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష?, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడంపల్లి మోహన్, వీరేశ్, జిల్లా కార్యదర్శి సాయిలు,జిల్లా యూత్ అధ్యక్షులు కె.రవి కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కె.నరేష్,నర్వ మండల అధ్యక్షులు బుచ్చన్న, మండల యూత్ అధ్యక్షులు రవి కుమార్, పట్టణ అధ్యక్షులు రఘు, శేషు, బాల్ రాజ్,వెంకటమ్మ, మణెమ్మ, లలితమ్మ , లక్ష్మీ ,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి..

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్...

**చందానగర్ ప్రభాత సూర్య :** చందనగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి పారిశుధ్య సూపర్ వైజర్లతో కలిసి పీపీఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి అందచేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర?యం తీసుకున్నందున



వాటిని ఈ రోజు పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగినదని, సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ గారు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సూపర్ వైజర్ లు కనకరాజు, మహేష్, ఆగమయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్లు, విచారణ ల పేరుతో ప్రజల ద్రుష్టి మళ్లీస్తున్నారు

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్

**నల్గొండ ఆగస్టు 5 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడారు కాళేశ్వరం పై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంషన్ లో చాలా స్పష్టంగా కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టారు. కెసిఆర్, హరీష్ రావు లపై పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారూ. ఎదో ఒక కారణం పేరుతో జైల్లో వేయాలని రేవంత్ భావిస్తున్నాడు కేంద్రంలోని బీజేపీ సర్కార్ తో కుమ్మక్కు అయి రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ అధికారలోకి వచ్చిన నాటి నుంచి రకరకాల కమిషన్లు వేశారు. కానీ ఏదీ తెల్చలేక పోయారు. దీనితో కాళేశ్వరం పేరుతో కమిషన్ అని వేశారు. కానీ సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దేందుకు కెసిఆర్ ప్రాజెక్టు లు చేపట్టారు. అన్ని అనుమతులతో గోదావరి పై బ్యారేజ్ లు నిర్మాణం చేసారూ. అతి తక్కువ ఖర్చు తో కాళేశ్వరం పూర్తి చేసారు. లక్షలాది ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చారు. సూర్యాపేట వరకు సాగు నీరు పారించారు. కానీ



రేవంత్ రెడ్డి రెండేళ్ల ల్లో ఇప్పటికి చేసిందేమీ లేదు. గత ప్రభుత్వ పథకాలపై కమిషన్లు, విచారణ ల పేరుతో ప్రజల ద్రుష్టి మళ్లీస్తున్నారు. ఇక్కడి నుంచి కమీషన్లు ఢిల్లీకి పంపడంలో మీరు బిజీ అయ్యారు. కాళేశ్వరంపై నిన్న కమిషన్ రిపోర్ట్ కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉంది . పూర్తి అబద్దాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కోటిరెడ్డి, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, కంచర్ల కృషా?రెడ్డి, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఏపీయూడబ్ల్యూజే మండల పాత్రికేయల నూతన కమిటీ ఎన్నిక.

మండల అధ్యక్షులుగా గుమ్మల ధర్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

**అమడగూరు ఆగస్టు 05 ( జన సూర్య శ్రీ ):-** ఏపీయూడబ్ల్యూజే అమడగూరు మండల పాత్రికేయుల నూతన కమిటీని ఓ ప్రైవేట్ అతిథి గృహంలో మండల పాత్రికేయల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలో వివిధ దినపత్రికలలో పనిచేస్తున్న 15 మంది పాత్రికేయులతో నూతన కమిటీని మంగళవారం అందరి సభ్యుల ఏకగ్రీవంతో ఆమోదం తెలిపారు. మండల పాత్రికేయులు అధ్యక్షునిగా గుమ్మల ధర్మారెడ్డిని వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ దినపత్రికలలో పని చేస్తున్న పాత్రికేయుల సమస్యలపై ఎప్పటికప్పుడు గత 20 సంవత్సరాలుగా ఎంతో కృషి చేశానన్నారు. మండలంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇళ్ల పట్టాలు, పక్కా ఇల్లు మంజూరు, ఉచిత విద్య, ఆరోగ్య బీమా, పెన్షన్ తదితర సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాత్రికేయల సమస్యలను తీర్చేందుకు గట్టిగా కృషి చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో మూడోసారి మండల అధ్యక్షునిగా ఎంపిక చేసిన మండల పాత్రికేయ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల పాత్రికేయల నూతన కమిటీ మండల అధ్యక్షులుగా గుమ్మల ధర్మ రెడ్డి, మంజుల రమణ ఉపాధ్యక్షులు, గొందిపల్లి నరసింహులు ప్రధాన కార్యదర్శి, మంజుల శివరామ్ ట్రెజరర్, బండి రామకృష? గౌరవ అధ్యక్షులు,డాక్టర్ లక్ష్మినారాయణ గౌరవ సలహాదారులు, నామల నాగరాజు సహాయ కార్యదర్శి, నామాల రామాంజనేయులు కార్యవర్గ సభ్యులు,



రామాంజనేయులు చిరు ఉపాధ్యక్షులు, రవీంద్ర నాయక్ గౌరవ సలహాదారు, తోళ్ల నాగభూషణ, కార్యవర్గ సభ్యులు ఎస్ మంజునాథ్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు, ఏం నాగార్జున కార్యవర్గ సభ్యులు, అశోక్ కార్యవర్గ సభ్యులు మరో ఐదు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## స్కూల్స్, కాలేజీలలోకి విద్యార్థి సంఘాలను నిషేధించడం దారుణం.

**ఉరవకొండ ఆగస్టు 05 (జన సూర్య శ్రీ) :-** స్కూల్స్, కాలేజీల్లోకి విద్యార్థి నాయకులు వెళ్లకూడదని అనడం దారుణమని, విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఉరవకొండ పట్టణంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ వద్ద ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐసా ఉరవకుండా నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం విద్యార్థి సంఘాలను స్కూల్ కాలేజీలోకి వెళ్లడాన్ని నిషేధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విద్యార్థి




సంఘాల నాయకులు పేర్కొన్నారు.

## మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో

-సామాజిక అవగాహన గోడపత్రికను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్



**-చౌటుప్పల్. ఆగస్టు 5. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డిచే మంగళవారం యజ్ఞ ఫౌండేషన్ వారి "మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో " అనే సామాజిక అవగాహన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యజ్ఞ ఫౌండేషన్ వారు చేస్తున్న కృషిని అయన అభినందించారు. డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి జీవితామే కాదు, కుటుంబాలు కూడా నాశనం అవుతాయని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు రాబోయేరోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలను చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేష్ ,యాట మహేందర్ ,పంతంగి రంజిత్ కుమార్,ఎర్రబోయిన శ్రీను, ఉదయ్ కిరణ్ , భూమిక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన వర్రె వెంకటేశ్వర్లు కి శుభాకాంక్షలు....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ గా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ని ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వఛరేద సంస్థ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి.. శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గతంలో ఉమ్మడి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా పనిచేసి, మరోసారి అత్యున్నత స్థానంలోకి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పోలీస్ కంప్లైంట్ అథారిటీ శాఖ ద్వారా పేద మధ్య తరగతి ప్రతి సామాన్యునికి న్యాయం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పోలీస్ కంప్లైంట్ అథారిటీ నీ అభినందిస్తూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని ట్రూ హెల్పింగ్ అండ్ స్వఛరేద సంస్థ అధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ సూచించారు.

## శ్రావణ మాస పుణ్యోత్సవం తారానగర్ లింగంపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శనములు..



**శేరిలింగంపల్లి, ప్రభాత సూర్య :** శ్రావణ మాస పుణ్యోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, లింగంపల్లి ప్రాంతంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఉత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ , బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, స్థానిక సోదర సోదరీమణులతో కలిసి దేవి దర్శనాలు చేసుకున్నారు. రవియాదవ్ మాట్లాడుతూ..శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు మన తారానగర్ ప్రజలందరికీ సమృద్ధిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, శంకర్, సురేష్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండి ఊరేగింపు..పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. విలేజ్ కమిటీ వారు కార్పొరేటర్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అంగ రంగ వైభవంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు.ఊరేగింపును కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గౌరవ అధ్యక్షులు సోమయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష?, ప్రణయ్ ముదిరాజ్, బుయ్యు మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, నవీన్ గౌడ్, విలేజ్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధే నా ధ్యేయం

మా ఇద్దరి పార్టీలు వేరైనా అభివృద్ధి మా ప్రధాన అజెండా...
పదవుల కోసం పాకులాడాల్సిన అవసరం నాకు లేదు...
చౌటుప్పల్ ఎనగంటి తండా గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ కు శంకుస్థాపన..
మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**చౌటుప్పల్.ఆగస్టు 5. ప్రభాత సూర్య :**మునుగోడు ప్రజల అభివృద్ధే తన ద్యేయమని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నారాయణపూర్ మండలం లచ్చమ్మ గూడెం, చౌటుప్పల్ మండలం ఎనగంటి తండా గ్రామాలలో మంగళవారం 33/11 సబ్ స్టేషన్ లను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం చాలా సంతోష దాయకమన్నారు. లో ఓల్టేజ్ సమస్య లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా మరో కొన్ని సబ్ స్టేషన్లు తీసుకురావడానికి ప్రపోజల్స్ పంపించామన్నారు. నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గాన్ని అని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైన పార్టీలు వేరైనా అభివ ృద్దే మా ప్రధాన అజెండా అని తెలిపారు. తాను మాట్లాడితే మంత్రి పదవి రాలేదు కాబట్టే మాట్లాడుతున్నారని కొందరు అంటున్నారని, మంత్రి పదవి కావాలనుకుంటే నేను ఎల్బీనగర్ నుండి పోటీ చేసేవాణి? అని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివ ృద్ధి కోసమే తాను ఇక్కడినుండి పోటీ చేశానని స్పష్టం చేశారు. పదవుల వెనకాల పాకులాడాల్సిన అవసరం తనకు లేదన్నారు. అద ృష్టం ఉండి నాకు పదవి వస్తే అది మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రాజకీయాలు అడ్డం పెట్టుకొని వచ్చి వేలకోట్ల రూపాయలు దోచుకునే వారికి పదవులు కావాలని, రాజ్ గోపాల్ రెడ్డి లాంటి వ్యక్తికి ప్రజలు కావాలి, ప్రజల సంక్షేమం కావాలి, ప్రజల అభివ ృద్ధి కావాలన్నారు. మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారని ఇస్తారా ఇవ్వరా అనేది వారి ఇష్టమన్నారు. ఇతర పార్టీల నుండి నిన్న మొన్న వచ్చిన జూనియర్లకు ఇచ్చారని,పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న తనను ఎంపీని గెలిపించమంటే గెలిపించానని గుర్తు చేశారు. మీకు ఇవ్వాలనిపిస్తే ఇవ్వండి అంతేకానీ ఇస్తారా ఇవ్వరా మీ ఇష్టం, నేను మాత్రం పదవుల కోసం ఇంటికి వెళ్లి కాళ్లు పట్టుకొని బ్రతిమాలాడే రకం కాదని అన్నారు. తనకు కావాల్సింది ప్రజలు వాళ్ళ బాగోగులు, వాళ్ళ అభివ ృద్ధి మాత్రమేనని అన్నారు. ప్రజల మధ్యనే ఉండి ప్రజల పోరాటం చేస్థా, త్యాగం చేస్తానాన్నారు. త్యాగమైన పోరాటమైన ప్రజల మంచి కోసమే చేస్తానని ప్రజలు తలదించుకునే పని చేయనని తెలిపారు. నియోజకవర్గంలో అభివ ృద్ధి చేయాల్సింది చాలా ఉందని ఎన్ని రకాలుగా అభివ ృద్ధి చేయాల్నో అధికారులతో సమీక్ష లు నిర్వహించి ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మునుగోడు ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని, వాళ్ల కష్టాలు పోయే రోజులు వస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల వల్ల నిజమైన లబ్ధిదారులకు కొందరికి ఇల్లులు రాలేదని ఇల్లులు రాని వాళ్ళు ఎవరు కూడా బాధపడొద్దు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత తనదని తెలిపారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. మన నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇల్లులు కడుతున్నాం ఇది గొప్ప విషయమన్నారు. పదేళ్ల పాలన కాలంలో కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో రేషన్ బియ్యం ఎవరు తినలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నబియ్యంతో పేదవాళ్లు కడుపు నిండా తినగలుగుతున్నారని తెలిపారు. 10 సంవత్సరాలలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూ మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ ఇది పేదల రాజ్యం, ఈ ప్రజా పాలనలో పేదోలందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడు అభివృద్ధి నా ప్రధాన ఏజెండా.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05( ప్రభాత సూర్య ):** మునుగోడు నియోజకవర్గ అభివ ృద్ధి ముఖ్యం పదవుల కోసం ఆశించే వ్యక్తిని కాదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం,చిమిర్యాల గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు నియోజకవర్గంలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైనా ఉందని ఆయన అన్నారు. మా ఇద్దరి పార్టీలు వేరైనా, అభివ ృద్ధి మాత్రమే తమ ప్రధాన ఏజెండా అని ఆయన పేర్కొన్నారు. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు కొందరు తాను మంత్రి పదవి రాలేదనే మాట్లాడుతున్నానని అంటున్నారని,ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుండి పోటీ చేసేవాడినని అన్నారు.మునుగోడు ప్రజల అభివ ృద్ధి కోసమే తాను ఇక్కడి నుండి పోటీ చేశానని, పదవుల కోసం ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదని ఆయన గట్టిగా చెప్పారు. తనకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమేనని, ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయనని ఆయన భరోసా ఇచ్చారు.రాజగోపాల్ రెడ్డి మా ఎమ్మెల్యే అని ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తానని ఆయన అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

**హైదరాబాద్ :** సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తించారు.సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్దాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్టడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్దాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే

## వరద ముంపు బాధితులకు ఆహార పదార్థాలు, వస్తువులతో పునరావాసం

పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




**కూకట్ పల్లి, ఆగష్ట్ 05 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నిన్న కురిసిన భారీ వర్షానికి పలు నాలా పరివాహక ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ నేపధ్యంలో ఫతేనగర్ డివిజన్ అమృత్ నగర్ తండా, దీన్ దయాల్ నగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయి స్థానికులు రోడ్డున పడ్డారు. ప్రధానంగా నివాసాల్లో ఆహార పదార్థాలు ఇతర వస్తువులు పనికిరాకుండా పోయిందని, కట్టుబట్టలతో రోడ్డును పడిన బస్తీ వాసులు కంటిమీద కునుకు లేకుండా అప్పటికి తాత్కాలికంగా హౌసింగ్ బోర్డు 15 పేస్ దగ్గరలో గల ఇందిరమ్మ గృహాల్లో తలదాచుకున్నారు. మంగళవారం ఉదయం వరద ముంపు బాధితులకు మున్సిపల్ అధికారులు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ ఫంక్షన్ హాల్ లో పునరావాసం ఏర్పాట్లు చేశారు. ఈ నేపధ్యంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన బండి రమేష్ మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈమేరకు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని ఫంక్షన్ హాల్ లో బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. బాధితులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, పరిస్థితులు కుదుటపడే వరకు ప్రభుత్వమే అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, స్థానిక నాయకులు బాకీ, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జనగాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05( ప్రభాత సూర్య ):** నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శివం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా జనగాం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సాదు శివ కుమార్ మాట్లాడుతూ నా వంతుగా పేద విద్యార్థులకు తోచిన సహాయం చేస్తూన్నావు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థానంలోకి వెళ్లి మీరు కూడా గ్రామానికి తోచిన సహాయ సహకారాలు అందించాలి అని కోరారు.నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ టి. ఓ గిరిబాబు మాట్లాడుతూ స్వఛమైన త్రాగు నీటి పైన అవగాహన కల్పించారు.ఆరోగ్యావంతమైన మనిషి రోజుకు 3-5లీటర్స్ వాటర్ తాగాలి. వాటర్ త్రాగకపోవడం వల్ల కిడ్నీస్ లో రాళ్లు వస్తాయి అలా అనేక రకాల రోగాల బారిన పాడుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్



**చౌటుప్పల్.ఆగస్టు 5. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశానుసారం ప్రజావాణి పిర్యాదు మేరకు తక్షణమే చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి స్పందించారు.చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 17,వ వార్డులో షేక్ గౌస్ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్ హనుమంత రావుకి ఇటీవల జరిగిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంపై తనకు సమస్య ఉన్నదని పిర్యాదు ఇవ్వడంతో ఆ ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డితక్షణమే స్పందించి మంగళవారం షేక్ గౌస్ ను సంప్రదించగా తనకు ఉన్న సమస్య ను వారికి వివరణ ద్వారా తెలియపరిచారు. ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయి క్యాప్షన్ తీసుకోవడానికి టెక్నికల్ ప్రాబ్లం ఉండడంతో వారికి ఇంటి నిర్మాణం పనులకి జాప్యం జరుగుతుందన్నారు. త్వరలో అట్టి సమస్య పరిష్కారం అవుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## యువత ఉద్యోగంతో పాటు వ్యాపారం కూడా రాణించాలి

యువతను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు గాదె శివ చౌదరి





**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (ప్రభాత సూర్య)** :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ లో సోదరుడు మోరంపూడి చెన్నారావు నూతన వ్యాపారం మొబైల్ క్యాంటీన్ టీ పాయింట్ ను కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు నమ్మకం అనేది ముఖ్యమని, నమ్మకం, విలువలతో కూడిన ఏ ఆలోచన, ఏ వ్యాపారమైన ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ రోజుల్లో పెరుగుతున్న ఖర్చులను ద ృష్టిలో పెట్టుకుని మనిషి మనుగడకు ఉద్యోగం ఒకటే సరిపోదని, వ్యాపారం కూడా తప్పనిసరి, మనిషి 24 గంటల్లో ఎక్కువ భాగం కష్టపడటానికి ఇష్టపడాలని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఎంఎంఎస్ ఈ ముద్ర లోన్స్, అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోతున్న రాజీవ్ యువ వికాసం వంటి వంటి పథకాలు యువతను స్వయం ఉపాధి వైపు నడిపిస్తున్నాయని యువ నాయకుడు వ్యాపారం వైపు ద ృష్టి సారించిన శివ చౌదరి యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెక్కళ్లపు అన్వేష్, మోరంపూడి నరేష్, బలుసు సతీష్ , సుధీర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, అగస్ట్ 05 (ప్రభాత సూర్య) :** గచ్చిబౌలి ఏరియా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ గ, గరుడ ఏజెన్సీ లో పనిచేసే సెక్యూరిటీ రాజు పనిచేసే సమయంలో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నీ అడ్డుకోవడం తో వారు అతనిపై తలపై రాడుతో దాడి చేసి చంపేశారు. గరుడ ఏజెన్సీ యాజమాన్యాన్ని రాజు కుటుంబ సభ్యుల నష్టపరిహారం కోరగా, గరుడ ఏజెన్సీ యాజమాన్యం దానిని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్మికుల ద్వారా ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిగా గరుడ ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్ రాజు కుటుంబానికి తగిన సాయం చేయాలని నిర్లక్ష్యం వహించద్దని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకుడు రవి విజ్ఞప్తి మేరకు రాజుకి యజమాన్యం తరపున నష్టపరిహారం(7,50,000) ఏడు లక్షల యాబై వేలు రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసుతో మానవత ద ృక్పథంతో మా కుటుంబానికి సహాయం చేసినందుకు రవికి వాళ్ళ బ ృందానికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ దృష్టి


జెసిబి తో కాలువలో పెరిగిన మొక్కలు తొలగింపు
10 వ వార్డులోని ప్రైమరీ స్కూలు సందర్శన...
చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి




**చౌటుప్పల్. ఆగస్టు 5. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్, గ్రంథాలయం పక్కనున్న ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్ ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. పబ్లిక్ టాయిలెట్ కేర్ టేకర్ దీపక్ జ ను శాలువాతో సన్మానించి టాయిలెట్ ను నిత్యం పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు సేవలందించాలన్నారు. అనంతరం జాతీయ రహదారి 69 సర్వీస్ రోడ్డులో ఫేమస్ బేకరి పక్కన ఉన్న డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారడంతో కాలువలో అడ్డంగా పెరిగిన మొక్కలను జేసీబీ ద్వారా పూర్తిగా తొలగించారు. వందరోజుల వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 10,వ వార్డు ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. పాఠశాల పరిశుభ్రతను, భోజనశాల గదిని పరిశీలించి ఈగలు, దోమలు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం, మంచి పోషక ఆహారం విద్యార్థులకి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు రామ్ నారాయణ మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్, జవాన్ అంజయ్య, నరసింహ, కూరగాయల మార్కెట్ నిర్వహణదారులు పాల్గొన్నారు.


## మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో...

సామాజిక అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05( ప్రభాత సూర్య ):** సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యజ్ఞ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన గోడపత్రికను యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ) జి వీరారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల మీ జీవితాలే కాదు , మీ కుటుంబాలు కూడా నాశనం అవుతాయి అని ,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు రాబోయేరోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలను చేయాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేష్ ,యాట మహేందర్ ,పంతంగి రంజిత్ కుమార్ ,ఎర్రబోయిన శ్రీను , ఉదయ్ కిరణ్ ,భూమిక ,తదితరులు పాల్గొన్నారు.





# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్!

ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.

# మృణాల్ ఠాకూర్‌తో 'ధనుష్' డేటింగ్?

పాపులర్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, ధనుష్ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కొద్దిరోజులుగా హిందీ బెల్ట్‌లో ఈ డేటింగ్ పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనంతటికి కారణం వీరిద్దరూ కొన్ని ఈవెంట్‌లలో సన్నిహితంగా కనిపించడమేనని చెప్పుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వారిద్దరూ కలిసి ఒక వేడుకలో కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆగష్టు 1న మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ పాల్గొన్నారు. పార్టీ వీడియోలో ధనుష్ ఆమె చేతిని పట్టుకుని ఆత్మీయంగా మాట్లాడుతున్న దృశ్యం ఒకటి వైరల్ అయింది. ఆపై మృణాల్ ఠాకూర్ నటించిన కొత్త సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు ధనుష్ ప్రత్యేకంగా ముంబైకి వెళ్లారు. స్క్రీనింగ్ సమయంలో ధనుష్ చెవిలో మృణాల్ ఏదో గుసగుసలాడటం కనిపించింది. జులై 3న ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ బాలీవుడ్ సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌ను ముగించాడు. ఈ సందర్భంగా జరిగిన పార్టీకి మృణాల్ హాజరయ్యారు. అక్కడ కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు.  వారిద్దరితో పాటు తమన్నా భాటియా, కనికా ధిల్లాన్, భూమి పెడ్నేకర్ కూడా కనిపించారు. ఇలా పలు సందర్భాల్లో వారిద్దరూ కెమెరాలకు కనిపిస్తూ ఉండటంతో డేటింగ్ రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ధనుష్ గానీ, మృణాల్ గానీ ఈ పుకార్లపై అధికారికంగా స్పందించలేదు. నెటిజన్లు మాత్రం వీడియోలు షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. వారు ఒకరితో ఒకరు డేటింగ్ చేస్తున్నారని కనీసం వారికి అయినా తెలుసా..? అంటూ రూమర్స్ వ్యాప్తి చేసే వారికి పంచ్ డైలాగ్‌తో ఇచ్చాడు.



# బ్లాక్ కలర్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న దెయ్యం పిల్ల..

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడుదలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. కుర్రాకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.  తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు మాత్రం పిచ్చెక్కిస్తున్నాయి.

# 'ఓలే ఓలే' పాట వచ్చేసింది.. మాస్ స్టెప్పులతో ఆకట్టుకున్న రవితేజ, శ్రీలీల

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. కర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళా రు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.



# 'కూలీ' విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా 'ఖైదీ'కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.